క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్: మండలంలోని మన్నెంపల్లి గ్రామానికి చెందిన బీనపల్లి రాజు ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరాడు. వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రూ.లక్ష చెక్కును రాజు కుటుంబ సభ్యులకు గురువారం క్యాంపు కార్యాలయంలో అందించారు. ఆర్థికసాయం అందించిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మన్నెంపల్లి ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, కోలకాని సాయిలు, ఆశోధ సురేశ్,బీనపల్లి సారయ్య,అనిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థికి..

వీణవంక: జమ్మికుంట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ట్రిపుల్‌ఐటీ విద్యార్థి సాయి చంద్‌కు వీణవంక గ్రామానికి చెందిన ట్యూరిటో, యప్ టీవీ సీఈవో పాడి ఉదయానందన్ రెడ్డి రూ.15వేల ఆర్థికసాయం అందించారు. సాయిచంద్ బాసరలో ట్రిపుల్ ఐటీ చదువుతున్నాడు. ఆర్థిక పరిస్థితులను ఉదయానందన్‌రెడ్డికి కుటుంబసభ్యులు వివరించడంతో నగదును అనుచరుల ద్వారా గురువారం అందించారు. సాయం అడిగిన వెంటనే స్పందించిన ఉదయానందన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐలయ్య, నారాయణ, లోకేశ్, మంతెన శ్రీదర్, దాసారపు వంశీకృష్ణ, చిన్నాల శ్రీకాంత్, తాళ్లపల్లి కుమారస్వామి, ఉమేశ్ ఉన్నారు.

పరిశుభ్రతపై ప్రతిజ్ఞ



ప్రతిజ్ఞ చేస్తున్న కేజీబీవీ విద్యార్థులు

చొప్పదండి: మండలంలోని కేజీబీవీలో గురువారం వ్యక్తిగత పరిశుభ్రతపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఆర్నకొండలో పోషణ మాసం పురస్కరించుకొని ఎంపీపీ చిలుక రవీందర్, సీడీపీవో కస్తూరి ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలు, తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గొల్ల సునంద, ఏసీడీపీవో సౌందర్య, సూపర్‌వైజర్ రమాదేవి, ఆయుష్ డాక్టర్ ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వీణవంక: మండలంలోని ఘన్ముక్కుల మోడల్ స్కూల్‌లో గెస్ట్ టీచర్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు కామర్స్ బోధించేందుకు ఎంకామ్, బీఎడ్ చేసినవారు ఈ నెల 23న ఒరిజనల్ సర్టిఫికెట్లతో పాఠశాలకు హాజరుకావాలని సూచించారు.

నిర్మించినా.. నిష్ఫలం

- వినియోగంలోకి రాని శ్మశానవాటికలు
- నిర్వహణను పట్టించుకోని వైనం
- ఇబ్బందులుపడుతున్న ప్రజలు



వినియోగంలోకి రాని శ్మశాన వాటిక

జమ్మికుంట: పేద, మధ్యతరగతి, ధనిక భేదాలు లేకండా అందరికి అంతిమ సంస్కారాలు గౌరవంగా జరగాలని సదుద్దేశంతో ప్రభుత్వం వైకుంఠధామాలు నిర్మించింది. శ్మశానవాటికలు అందుబాటులో ఉండాలని, అన్ని సౌకర్యాలు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించి వైకుంఠధామాలుగా నామకరణం చేసింది. కానీ నిర్మాణం పూర్తయిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో ప్రజాప్రతినిధులు విఫలమయ్యారు. గ్రామాల్లో ఎవరైనా చనిపోతే పాత పద్ధతుల్లోనే దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా వైకుంఠధామాలను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

ఈజీఎస్ నిధులతో నిర్మాణం

మండలంలో 20 గ్రామ పంచాయతీల పరిధిలో శ్మశాన వాటికలను ఈజీఎస్ నిధులతో నిర్మిచారు. ఒక్కో వైకుంఠధామానికి రూ.12 లక్షలు ఖర్చు చేశారు. 2020లో పనులు ప్రారంభించి రెండేళ్లలో పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. కానీ కొన్ని గ్రామాల్లో నేటికి వైకుంఠధామాలు పూర్తి స్థాయిలో వినియోగంలోకి రాలేదు. దహన ప్లాట్‌ఫామ్, వెయిటింగ్ హాల్, స్నానాలకు రెండు గదులు, విద్యుత్, నీటి సౌకర్యం కల్పించారు. కానీ చనిపోయిన వ్యక్తి బంధువులు, కుటుంబ సభ్యులు ఆరుబయటనే స్నానాలు చేస్తున్నారు.

మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న పనులు

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కుల గూడెం, కొత్తపల్లిలో శ్మశాన వాటిక పనులు కొనసాగుతున్నాయి. ధర్మారం గ్రామంలో స్థలం కేటాయించారు కానీ పనులు ప్రారంభించలేదు. ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలంటే నిర్మాణం వేగవంతం చేయాలి. అంతిమ సంస్కారాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, నిర్మాణం పూర్తి చేయాలని ధర్మారం ప్రజలు కోరుతున్నారు.

వర్షాకాలంలో ఇబ్బందులు ..

మున్సిపల్, మండలంలో శ్మశాన వాటికలు వినియోగంలోకి రాకపోవడంతో వర్షాకాలంలో మృతుల కుటుంబ సభ్యులు అంతిమ సంస్కారాల నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు సొంతభూముల్లో నిర్వహిస్తుండగా కొందరు స్థలాలు లేక రోడ్డు పక్కన, ప్రభుత్వ భూముల్లో అంతిమసంస్కారాలు చేస్తున్నారు.

జీపీలకు అప్పగించాం



ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈజీఎస్ పథకం ద్వారా శ్మశాన వాటికలను రెండేళ్లలో పూర్తి స్థాయిలో నిర్మించాం. మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించాం.

– సతీశ్‌కుమార్, ఎంపీవో, జమ్మికుంట

వినియోగంలోకి తెస్తాం



శ్మశాన వాటిక పనులు 90 శాతం పూర్తి చేశాం. బర్నింగ్ ప్లాట్ ఫామ్, దింపుడు కల్లం గద్దె పనులు చేయాల్సి ఉంది. పూర్తి స్థాయిలో పనులు త్వరగా పూర్తిచేసి గ్రామ ప్రజలకు వినియోగంలోకి తీసుకువస్తాం.

– మూగల పరుశరాములు, సర్పంచ్, మడిపల్లి

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి



హుజూరాబాద్: మాట్లాడుతున్న కౌశిక్‌రెడ్డి



చిగురుమామిడి: నివాళి అర్పిస్తున్న నాయకులు

హుజూరాబాద్: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజీలేకుండా పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఆయన సేవలు మరువలేనివని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక చేనేత సహకార సంఘంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ఉద్యమాలే ఊపిరిగా జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఆయన జీవితం అనుసరణీయమని, క్విట్ ఇండియా ఉద్యమంలో, నాన్ ముల్కీ ఆందోళనలో బాపూజీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎలిగేటి ఉపేందర్, ఉపాధ్యక్షుడు వేముల యాదగిరి, మేనేజర్ నక్క వైకుంఠం, డైరెక్టర్లు తాటిపాములు రఘుపతి, నాయకులు గందె శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, కోటి, సమ్మయ్య, సబ్బని రాజేందర్, జయవర్ధన్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి: కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని చొప్పదండిలో మండల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. మచ్చ రమేశ్, దండె రాజయ్య, ఇప్పనపల్లి సాంబయ్య, వల్లాల క్రిష్ణహరి, గాజంగి రాములు, ఎన్నం మునిందర్, గాలిపెల్లి రమణయ్య, మహేశుని మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి నిర్వహించారు. మినీ బస్టాండ్ ఆవరణలో ఆయన చిత్రపటానికి చిగురుమామిడి జెడ్పీటీసీ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రత్యేక రాష్ట్ర తొలి, మలిదశ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, బీసీ సంఘం మండలశాఖ అధ్యక్షుడు రామోజు రాజ్‌కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు బెజ్జంకి అంజయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ సర్వర్‌పాషా, పిల్లి తిరుపతి, తాళ్లపల్లి తిరుపతి, పోటు మల్లారెడ్డి, నిలిగొండ దశరథం, భాస్కర్, అంజయ్య, రాజు, కరుణాకర్, రవి పలువురు పాల్గొన్నారు.



చొప్పదండి: మౌనం పాటిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

రోడ్డు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామ శివారు నుంచి గంగాధర మండలం ఆచంపల్లి వరకు రోడ్డు పునరుద్ధరణ పనులకు గురువారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..పనులు పూర్తయితే వెలిచాల, గుడ్డివెలుగులపల్లి, గట్టుబుత్కూర్, చిన్న ఆచంపల్లి, పెద్దఆచంపల్లికి ప్రయాణం సులభమవుతుందన్నారు. 12 కిలోమీటర్ల రోడ్డు పనులు రూ.6.17 కోట్లతో చేస్తున్నాని తెలిపారు. రామడుగు సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, జడ్పీ కోఆప్షన్‌సభ్యులు శుక్రుద్దీన్, వైస్‌ఎంపీపీ రాజగోపాల్‌రెడ్డి, సర్పంచ్ సరోజనప్రభాకర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కిష్టారెడ్డి, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు సంజీవరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి నాయకులు కలిగేటి లక్ష్మణ్, వీర్ల రవీందర్‌రావు, అర్జున్, మహేందర్‌రెడ్డి, చాడ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

వరదకాలువ నుంచి నిర్మిస్తున్న ఓటీ కాలువల్లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు. కరీంనగర్‌లో ఆర్‌అండ్‌బీ గెస్టు హౌజ్‌లో అధికారులతో ఓటీలపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ఓటీ కాలువల నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని, భూసేకరణలోని సమస్యలను తొలగించి త్వరగా భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి పనులు జరిగేలా కృషి చేయాలని అధికారులను కోరారు. నష్టపోతున్న వారికి పరిహారం అందేలా చూడాలన్నారు. సమావేశంలో భూసేకరణాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, కొక్కెరకుంట సింగిల్‌విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాడ ప్రభాకర్ రెడ్డి, నాయకులు సైండ్ల కరుణాకర్, వెంకట్‌రెడ్డి, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

నియామకం



గన్నేరువరం: బీజేపీ సోషల్ మీడియా జిల్లా కోకన్వీనర్‌గా గన్నేరువరంకు చెందిన మచ్చ మురళీకృష్ణ నియామకమయ్యారు. ఈమేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. నియామకానికి సహకరించిన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గొడుగు వినోద్‌కుమార్, మండల అధ్యక్షుడు నగునూరి శంకర్‌కు మురళీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

జీవన నైపుణ్యాలపై శిక్షణ

గంగాధర: జిల్లాలోని కేజీబీవీలో ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు జీవన నైపుణ్యాలపై జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. విద్యార్థులు రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యలను, సవాళ్లను ఎదుర్కోవడానికి అవసరమయ్యే నైపుణ్యాలను ఈ సందర్భంగా వివరించారు. విద్యార్థినులకు విలువలతో కూడిన విద్యను అందించడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఆర్పీలు ప్రసన్న, స్వప్న, రజిత పాల్గొన్నారు.

25, 26 తేదీల్లో ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

వీణవంక: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 25, 26న మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించనున్నామని ఎంఈవో విడపు శ్రీనివాస్ తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో అండర్ 14, 17 క్రీడాకారులు అర్హులని, 25న బాలురు, 26బాలికల ఎంపిక చేపడుతామని వివరించారు. క్రీడల్లో సత్తాచాటిన వారు జిల్లా స్థాయిలో జరిగే ఎంపిక పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్‌కార్డు, పుట్టిన తేదీ, విద్యార్హత పత్రాలు పీఈటీ రాజ్‌కుమార్‌కు అందించాలని సూచించారు. వివరాలకు 9701504944 నంబర్ సంప్రదించాలని కోరారు.

బాలికల క్రీడలు ప్రారంభం

చొప్పదండి: పట్టణంలోని క్రీడా మైదానంలో ఎస్‌జీఎఫ్ బాలికల క్రీడలను ఎంపీపీ చిలుక రవీందర్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో వేణుకుమార్, హెచ్‌ఎం రాజిరెడ్డి, రాజ్‌కుమార్, క్రిష్ణ, చంద్రశేఖర్, సూర్యప్రకాశ్, సత్యానంద్, పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడాపతాకం ఎగురవేస్తున్న ఎంపీపీ కొత్త వినీత



జమ్మికుంటలో...

చిగురుమామిడి: క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసం, శారీర ధృఢత్వాన్ని పెంపొందిస్తాయని ఎంపీపీ కొత్త వినీత అన్నారు. గురువారం చిగురుమామిడి జెడ్పీపాఠశాలలో మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థుల మధ్య స్నేహభావం పెరుగుతుందని, చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని విద్యార్థులు గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, ఎంపీడీఓ నర్సయ్య, తహసీల్దార్ నరేందర్, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, చిగురుమామిడి ఎస్సై సామల రాజేశ్, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, రైతు సమన్వయ సమితి మండలశాఖ అధ్యక్షుడు పెనుకుల తిరుపతి, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు,తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఎంఈవో విడుపు శ్రీనివాస్ స్కూల్ గ్రేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెండోరోజు బాలికలకు క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, క్రీడల్లో ఆయా పాఠశాలల బాలికలు పాల్గొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సదానందం, పీఈటీ రేణుక, ప్రేమలత, శేఖర్, సత్యనారాయణ, శ్రీను, సుమన్, ఉమ, తిరుమల, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

మన్నెంపల్లిలో ‘స్వచ్ఛతా హీ సేవా’



శ్రమదానంలో ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్

తిమ్మాపూర్: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని మన్నెంపల్లిలో స్వయం సహాయక మహిళ, వీవోలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి దేవరకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇంటివద్ద తడి, పొడిచెత్త వేరు చేయడంపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. మానవహారంగా ఏర్పడి ఐక్యత చాటారు. పోచమ్మ గుడిపరిసర ప్రాంతాలలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పారునంది సంపత్, తూముల శ్రీనివాస్, ఐకేపీ సీఏ గుర్రం సుజాత, గ్రామపంచాయతీ సిబ్బంది సురేశ్, శేఖర్, మేట్ పద్మ, మహిళలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల అరెస్ట్



అరెస్టయిన ఎమ్మార్పీఎస్ నాయకులు

జమ్మికుంట: పార్లమెంట్ సమావేశాలల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద రెండు రోజులుగా రిలే దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణపై చిత్తశుద్ధి ఉంటే బిల్లు పెట్టాలని, అక్రమ అరెస్టులతో హక్కులు, ఉద్యమాలను అడ్డుకోలేరని ఖండించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు రేణుకుంట్ల సాగర్, నియోజకవర్గ ఇన్‌చార్జి, అక్కినపల్లి సమ్మయ్య, జిల్లా నాయకులు అంబాల రాజు, కండె మహేంద్ర, కవ్వంపల్లి స్వామి, చెరుకు సంపత్, నవీన్, మోతె శంకర్, రవి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ నిర్వహించే సభ నేపథ్యంలో ముందస్తుగా మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులను గురువారం పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడిచి పెట్టారు.

మళ్లీ ఎలుగుబంటి సంచారం

గన్నేరువరం: మండల కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి బేడ బుడగజంగాలకాలనీలో రెండు ఎలుగుబంట్లు ప్రత్యక్షమయ్యాయి. క్లెంం చంద్రవ్వ అనే వృద్ధురాలు ఆరుబయటకు రాగా ఎలుగుబంట్లు సంచరిస్తుండటాన్ని గమనించి కాలనీవాసులను అప్రమత్తం చేసింది. తెల్లవారుజామున బావుల వద్దకు పాలు తీసుకురావడానికి వెళ్లే రైతులు భయాందోళనకు గురవుతున్నారు.

బయోమెట్రిక్‌తో ధాన్యం కొనుగోళ్లు

సైదాపూర్: వచ్చే వానాకాలంలో వరి ధాన్యం బయోమెట్రిక్ ద్వారా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెన్కెపల్లి సహకార సంఘం అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడారు.

మధ్యాహ్న భోజన నిర్వాహకుల నిరసన

శంకరపట్నం: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డబ్బులు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించాలని కోరుతూ మధ్యాహ్న భోజన నిర్వాహకులు గురువారం మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. రోడ్డుపై బైఠాయించారు.

సంక్షిప్త వార్తలు

‘ఎఫ్‌సీఐ’తో దేశానికి ఆహార భద్రత

జమ్మికుంట: ప్రకృతి వైపరిత్యాలు, అనుకోని ఉపద్రవాలు వచ్చినప్పుడు, ప్రతి భారతీయుడికి ఆహార భద్రత నిల్వల ద్వారా బియ్యం పంపిణీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ సంస్థలను నెలకొల్పిందని ఎఫ్‌సీఐ జమ్మికుంట డిపో మేనేజర్ కుళ్లయప్ప నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎఫ్‌సీఐ డిపోలో నిల్వ, నిర్వహణ, బియ్యం సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.

స్వచ్ఛంద ఉద్యోగ విరమణ బాధాకరం

వీణవంక: మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేసిన గాజుల భాస్కర్ స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేయడం బాధాకరమని ఎంపీపీ రేణుక, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు. ఇంకా 12 ఏళ్లు ఉద్యోగం చేసే అవకాశం ఉందని, పనిపట్ల నిబద్ధతో వ్యవహరిస్తూ అందరికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తిఅని కొనియాడారు.


టీషర్ట్స్ అందజేత

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేటలో గురువారం శ్రీలక్ష్మీనర్సింహస్వామి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులకు గ్రామానికి చెందిన ముదుగంటి మధుకర్‌రెడ్డి రూ. 14 వేలు వెచ్చించి ప్రత్యేకంగా తయారు చేయించిన టీషర్ట్స్‌ను అందజేశారు. సభ్యులు శాలువాతో ఆయనను సన్మానించారు.


సర్పంచ్‌కు మాతృవియోగం

మానకొండూర్‌రూరల్: మండలంలోని లింగాపూర్ సర్పంచ్ మురళీధర్‌రావు తల్లి అనారోగ్యంతో గురువారం మృతిచెందింది. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. జెడ్పీటీసీ శేఖర్, సర్పంచ్ పృథ్వీరాజ్, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



రామడుగు: పూజలు చేస్తున్న విద్యార్థులు, టీచర్లు



చిగురుమామిడి: ఇందుర్తిలో...



హుజూరాబాద్‌లో పూజలు చేస్తున్న కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్: పట్టణంలో గణపతి నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గురువారం ప్రతాప యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అర్చకుడు జగన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా మహిళలు మంగళహారతులతో తరలివచ్చి పూజలో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి గణేశుడిని దర్శించుకున్నారు. మండప నిర్వాహకులు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

చొప్పదండి: పట్టణంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల్లో శనివారం రాత్రి ఏడు గంటలకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేయాలని విశ్వహిందూ పరిషత్ మండలశాఖ అధ్యక్షుడు పడకంటి కృష్ణ కోరారు. ఈ నెల 23న, 26న సాయంత్రం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేయాలని కోరారు. మండపాల వద్ద సమస్యలు ఉంటే గణేశ్ ఉత్సవ సమితి దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు.

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట శ్రీప్రగతి స్కూల్‌లో నెలకొల్పిన మట్టి గణపతికి విద్యార్థులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్నదానం రాధాకృష్ణ, ప్రిన్సిపాల్ వెంకటనారాయణ, స్కూల్ డైరెక్టర్లు, టీచర్లు, పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాత్రి వేళ భజనలు, కోలాటం, నృత్యాలు చేస్తున్నారు. మండపాలు చిన్నారులు, యువకులు, పెద్దలు, మహిళలతో కిటకిటలాడుతున్నాయి.

నిబంధనలు పాటించాలి

గంగాధర: గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని ఎస్సై అభిలాష్ సూచించారు. పోలీస్ స్టేషన్‌లో గురువారం మండలంలోని వినాయక మండపాల నిర్వాహకులతో అవగాహన సమావేశం నిర్వహించారు.

గన్నేరువరం: వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో చేయాలని ఎస్సై చందా నరసింహారావు అన్నారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండపాల నిర్వాహకులు, యువకులతో సమావేశం నిర్వహించారు.

తహసీల్దార్ ఎదుట ఐదుగురి బైండోవర్

శంకరపట్నం: మండలంలోని కల్వల గ్రామానికి చెందిన ఐదుగురిని గురువారం ఎక్సైజ్ పోలీసులు తహసీల్దార్ అనుపమ ఎదుట బైండోవర్ చేశారు. ముద్దం రాములు, రాజయ్య, మల్లయ్య, శివరాత్రి మల్లయ్యలను బైండోవర్ చేశారు. కార్యక్రమంలో సీఐ దుర్గాభవాని, సిబ్బంది ముకుందరెడ్డి, రమేశ్, కార్తీక్ కుమార్, శృతి పాల్గొన్నారు.

రాజ్‌బోడాపై ఫిర్యాదు

చొప్పదండి: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎస్ఆర్ఐ రాజ్‌బోడాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జీలు మంద రవీందర్, కొంకటి శేఖర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పార్టీ ఎదుగుదలను ఓర్వలేక దూషణలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వెంట భూత్కూరి కాంత, గజ్జల క్రిష్ణ మురళి, ఇరుగురాల రమేశ్, తదితరులున్నారు.